


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 10


# శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మిద్దాం

● దేశం సాంస్కృతికంగా, సామాజికంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా ఉండాలి ● ఆధునిక యుగంలో పతనమవుతున్న మానవత్వ, నైతిక విలువలను పెంపొందించాలి ● మనిషిని మనిషిగా జీవింపజేసే సనాతన ధర్మాలు, పురాణాలు, ఇతిహాసాల మేధో సంపత్తిని భవిష్యత్ తరాలకు అందించాలి ● ఇస్కాన్ గీతా పఠనం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆధునిక యుగంలో పతనమవుతున్న మానవత్వ, నైతిక విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ అన్నారు. మనిషిని మినిషిగా జీవింపజేసే సనాతన ధర్మాలు, పురాణాలు, ఇతిహాసాలను, మేధో సంపత్తిని భవిష్యత్ తరాలకు అందించడం ద్వారా సాంస్కృతికంగా, సామాజికంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా మరింత శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని ఉద్బోదించారు. ఇస్కాన్, తెలంగాణ అగర్వాల్ సమాజ్, డిఆర్ఎస్ ఇంటర్ స్కూల్ ఆధ్వర్యంలో కొంపెల్లిలోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన 'గీతా' పఠనం వేసవి శిక్షణ శిబిరం2025'ను గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇస్కాన్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ యుదీష్టర్ గోవింద ప్రభు, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంజని కుమార్ అగర్వాల్, ఇస్కాన్ కుకుట్ పల్లి విభాగం అధ్యక్షులు మహాశ్రింగదాస్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తూ.. ప్రపంచంలోని సమస్యలన్నింటికీ భగవద్గీత ఒక్కటే సమాధానమని ఆయన పేర్కొన్నారు. భగవద్గీత శ్లోకాలు మానవ జీవితానికి మార్గదర్శకాలని, వాటిని నిత్యం అభ్యాసం చేయడం ద్వారా సమర్ధవంతమైన జీవితాన్ని జీవించగలమన్నారు. నేటి బాలలే భావి భారత పౌరులని, వారికి ఎలాంటి శిక్షణను ఇస్తే అలాగే తయారవుతారని, చిన్నతనం నుంచే పిల్లలకు మానవత్వ, నైతిక విలువలను నేర్పించడం ద్వారా భవిష్యత్ వారు మెరుగైన భారతాన్ని నిర్మించగలరన్నారు. చిన్న వయస్సులో వారు నేర్చుకునే విషయాల ఆధారంగానే వారి జీవన ప్రయాణం కొనసాగుతుందన్నారు. మనిషి జీవించి ఉన్నంత కాలం మంచి విషయాలను అభ్యాసం చేయాల్సిందేనన్నారు. భారతదేశానికి వందలాది ఏళ్ళ ఇతిహాస చరిత్ర ఉందని, ఆధ్యాత్మికంగా ఎలా ఎదగాలో ప్రపంపచమంతా భారతదేశాన్ని చూసి నేర్చుకునేలా మన ఆధ్యాత్మిక శిక్షణ ఉండాలన్నారు. ఇస్కాన్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ యుదీష్టర్ గోవింద ప్రభు మాట్లాడుతూ.. ప్రపంచంలో మనిషి ఎంత సంపదను పోగు చేసుకున్నా, ఎంత అభివృద్ధి చెంది విలాసవంతమైన జీవితాలు గడుపులున్నప్పటికీ మనశ్శాంతి లేదన్నారు. ప్రజల జీవనంలో పరివర్తన తీసుకురావడం,

మిగతా 2లో

# మహిళలు స్వయం ఉపాధి పొందాలి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి సరైన మార్గమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ లో గల ఆల్ కైర్ కార్యాలయంలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ ,మెహందీ డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆదివారం ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి సర్టిఫికెట్ల పంపిణీ చేశారు.సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. మహిళలకు శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం అభినందనీయమన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అతివలు మరొకరికి మార్గదర్శకంగా నిలవాలని, ఒకరికొకరు చేయూతనందించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మహమ్మద్ ముబషీర్ అహ్మద్ సాహెబ్, మహమ్మద్ వకిల్ అహ్మద్ సాబ్, మహ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్ పాషా, నజీర్ ఖాన్, అక్తర్ ఖాన్, జుబేర్ బేగ్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకోవాలి

● వారికి పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలి ● నష్టపోయిన వారికి పరిహారం కట్టివ్వాలి ● కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ● హయత్ నగర్, కుంట్లూర్ సమీపంలో దగ్ధమైన గుడిసెల స్థలం పరిశీలన



హయత్ నగర్, మేజర్ న్యూస్: మంటలు అంటుకొని గుడిసెలు దగ్ధమై నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ నాయకులు పూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్ర ఆయన హయత్ నగర్ సమీపంలోని కుంట్లూరు గ్రామ పరిధిలో పేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలు దగ్ధమైన ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితులకు పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ సుమారు 300కు పైగా గు సెలు దగ్ధం అయ్యాయని, మీద ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకుని ఉంటున్న నిరుపేదలకు ఇది పెద్ద నష్టమే అని అన్నారు. సంఘటన గురించి తెలిసి ఇక్కడకు వచ్చి వారికి సహాయం చేసిన పోలీసులు, ఇతర అధికారులకు ఆయన కృాఎతజ్ఞతలు తెలిపారు. బాధితులకు ఆర్థిక పరంగా చేస్తున్న సాయం కొంతవరకు

మిగతా 2లో

### బీఆర్ఎస్ రజతోత్సవ సభకు

# భారీగా తరలిన గులాబీ దండు

మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుతున్న తెలంగాణ ప్రజలు
మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: హమీల అమ లులో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభు త్వంపై ఈ ఏడాది కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తు తుందని, మళ్ళీ తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణు లు భారీగా తరలి వెళ్ళారు. మల్కాజిగి రి, అల్వాల్ సర్కిల్స్ కు చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరే మటర్లు, బిఆర్ఎస్ నాయకు లతో కలిసి పలు కూడళ్లలో బిఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించి బస్సులు, కార్లకు జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించారు. తెలం గాణ పాటలకు, పార్టీ నాయకులతో కలిసి

మిగతా 2లో

సూర్య
www.suryaa.com

సోమవారం
28 ఏప్రిల్ 2025

# సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు మేలు : జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయాన్ని గణనీయంగా పెంచిందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బాధితులకు అండగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు బాధితులు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం జగదీశ్వర్ గౌడ్ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి నియోజకవర్గంలో 12 మందికి మంజూరైన రూ. 5,95,000 (ఐదు లక్ష తొంబై ఐదు వేల) ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను బాధితులకు జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమమే లక్ష్యంగా ప్రజలకు మేలు జరిగేలా కృాఎషి చేస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉందని,అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, కూన సత్యం గౌడ్, ఉరిటి వెంకట్రావు, వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, శేఖర్ ముదిరాజ్, కనకమామిడి నరేంద్ర గౌడ్, తిరుపతి, డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి, మహమ్మద్ జహంగీర్, అలీ, మహిళా కమిటీ నాయకులు బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి, మండల అధ్యక్షురాలు సునీత రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లెల జయ, పార్వతి, అనిత, లక్ష్మి, సులోచన, శాంత, తన్వీర్ బేగం, నాయకులు హనుమంతు, రాజి రెడ్డి, వెంకన్న, పరశురాం, మల్లేష్, యాకయ్య, రాంబాబు, సర్దార్, మారయ్య, రాజు, శ్రీను, ఎల్లమ్మ, లక్ష్మణ, హనుమయ్య, గిరి, హరినాథ్ గౌడ్, హనీఫ్, శ్యామ్, రవి కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మిద్ధాం

**మొదటి పేజి తరువాయి :**తద్వారా మానవత్వ, నైతిక విలువలతో కూడిన శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించడమే ఇస్ లక్ష్యం అన్నారు. సమస్త సమస్యలకు పరిష్కారం చూపగల భగవద్గీత వల్లనే ఇది సాధ్యమన్నారు. డిఆర్ఎస్ స్కూల్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంజని కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ.. ప్రజలను సన్మార్గంలో నడిపించే భగవద్గీత ప్రవచనాలను ఇక పాఠశాలలో నుంచి ప్రతి రోజూ ఉదయం ప్రార్థన సమయంలో బోధించనున్నట్లు ప్రకటించారు. మా పాఠశాలలో ఇప్పటివరకు దాదాపు 35 వేల మంది పిల్లలు విద్య అభ్యసిస్తున్నారని, వీరందరినీ మానవత్వ, నైతిక విలువలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే ధ్యేయమన్నారు. పాఠశాలలలో విద్యను అభ్యసించిన అనేక మంది ఐఎఎస్ ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు, పెద్ద వ్యాపారస్తులుగా, వృత్తి నైపుణ్య రంగాల్లో స్థిరపడ్డారన్నారు. ఇస్కాన్ కుకుట్ పల్లి విభాగం అధ్యక్షులు మహాశ్రింగదాస్ మాట్లాడుతూ.. భగవద్గీత ప్రవచనాల ద్వారా ప్రజలలో వేదసంస్కృతిని, మానసిక ప్రశాంతతను, మనోధైర్యాన్ని పెంపొందిస్తున్నామని చెప్పారు. భగవద్గీత శ్లోకాల పఠనంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులను గవర్నర్ అభినందించి అవార్డులను అందజేశారు. వేసవి శిక్షణ శిబిరానికి వచ్చిన చిన్నారులు పఠించిన భగవద్గీతలోని శ్లోకాలు సభికులను ఆకట్టుకున్నాయి. భగవద్గీత ప్రవచనాలపై చిన్నారులు చేసిన నృత్యాలు సభికులను అలరించాయి.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు

# భారీగా తరలిన గులాబీ దండు



**మొదటి పేజి తరువాయి :**ఎమ్మెల్యే కూడా కాలు కదిపి (డ్యాన్స్ చేసి) జోష్ పెంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆద ర్శంగా నిలిచిందన్నారు.దేశం మొత్తం కేసీఆర్ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభ వైపు చూస్తుందన్నారు. దేశ రాజకీయాల్లో రజతో త్సవ సభ నిలిచిపోయిందన్నారు.కేసీఆర్ కు, తెలంగాణకు పేగు బంధ ఉందని, చావునోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ సాధించిన పోరా ట వీరుడు , తెలంగాణ జాతిపిత కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ , కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, మేకల సునీత రాము యాద వ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ ఎస్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రాము యాదవ్, జి కే హను మంత రావు, మురుగేశ్,వెంకన్న, సయ్యద్ ఖలీల్, మోనార్ భాగ్యనంద్ రావు తదిత రులు పాల్గొన్నారు

గౌతంనగర్ లో... మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ లోని ఎలుకతుర్తిలో జరిగే 25 సంవత్సరాల రజతోత్సవ సభకు గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు బస్సులు, కార్లలో ర్యాలీగా తరలి వెళ్లారు. ముందుగా మిర్జాలగూడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను కార్పొరేటర్ ఆవిష్కరించారు. అనంతరం మిర్జాలగూడ, మల్కాజ్గిరి మీదుగా భారీ ర్యాలీగా వరంగల్ సభకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...

అభివృద్ధి, ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ తోనే సాధ్యమన్నారు. మౌలాలిలో... మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మౌలా లి డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా తరలి వెళ్ళారు. ఈ సందర్భం గా గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎ స్ నాయకులు బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిం చారు. కేక్ కట్ చేసి తినిపించుకుని బీఆర్ఎ స్ రజతోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకా రులు మోనార్ భాగ్యానంద్ రావు, తోట నాగే ష్, మహ్మద్ ఉస్మాన్, దుంబాల సత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు అమీనుద్దీన్, ఆదినా రాయణ, వంశీ ముదిరాజ్, సాధిక్, బాలస్వా మి, రాందాసు రాజు, నాగరాజు, సునంద రావు, తదితరులు పాల్గొన్నారు.



# బాధితులను ఆదుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**మాత్రమే వారికి ఉపయోగపడుతుందని, ఎన్నో రోజులుగా గుడిసెలు వేసుకొని ఉంటున్న వారికి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అన్నారు. మంటల్లో దగ్ధమైన ప్రతి గుడిసె వారికి లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ. రవీంద్రచారి, యాది రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి రజతోత్సవ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కూకట్పల్లి నియోజకవర్గం నుంచి ప్రతి డివిజన్ నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు ఆదివారం వేలాదిమందిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ఆనాడు కెసిఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారని, 25 వసంతాల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అవమానాలకు, కష్టాలకు ఎదురొడ్డి నిలిచి తెలంగాణ రాష్ట్రం లక్ష్యంగా.. కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. అంతేకా కుండా ముఖ్యమంత్రిగా ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్ది ఆనాడు దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపారని అనడంలో అతిశక్తి లేదని గుర్తు చేశారు. వ్యవసాయం, పారిశ్రామిక, టెక్నాలజీ శాంతిభద్రతలు ఇలా అన్ని రంగాల్లో కూడా తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృాఎద్ధి చేసుకున్నామని, కానీ నేడు కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలతో అన్ని రంగాలు కుంటుపడ్డాయని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించారని తిరిగి మళ్లీ కెసిఆర్ కే పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని గుర్తు చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌ను వీక్షించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జమ్మూకశ్మీర్లోని పహల్గామ్లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుకున్న కుట్రదారులకు అత్యంత కఠినమైన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బాధితుల కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని భరోసా ఇచ్చారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్లో జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ప్రధాని నరేంద్ర మోదీ 121 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ కార్యకర్తలతో కలిసి ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వీక్షించారు. పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడినీ కలచివేసిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు మీతో నా మనసులోని మాట పంచుకుంటున్న వేళ, నా హృాఎదయం తీవ్ర వేదనతో నిండి ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి ప్రతి పౌరుడి హృాఎదయాన్ని గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ భాష మాట్లాడే వారైనా, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు అని మోదీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,నరసింహ రావు,వరలక్ష్మి ధీరజ్,రంజిత్ పూరి, శ్రీకాంత్ రెడ్డి, బబ్లు సింగ్, గోపాల్,బూత్ కమిటి సభ్యులు,డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు,కార్యకర్తలు స్థానిక నేతలు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం




మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ హుడా ఫేజ్ 2 రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో మెడికవర్ చందానగర్ హాస్పిటల్ సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ., బీ. యం. డి. పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ ఆదిత్య (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ నవీన్(క్లౌ డెంటల్), విజన్ ఐ కేర్ డాక్టర్ శిరీష వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగా, ధ్యానం, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి, సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకుంటే, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ హుడా కాలనీ ఫేజ్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాజయ్య, రమణారెడ్డి, సిద్ది రాములు, రామరాజు, విద్యాసాగర్, రామిరెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొక్కుల జబర్దన్, కౌడిన్య శ్రీ నందూరి వెంకటేశ్వరరావు, పాలం శ్రీనివాస్, శివరామిరెడ్డి, పకీరయ్య, ఉరిటి వెంకట్రావు, హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభకు తరలివెళ్లిన జవహర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు

## 4, 5వ డివిజన్‌ల నుంచి పెద్ద సంఖ్యలో తరలిన గులాబి శ్రేణులు

జవహర్ నగర్, మేజర్‌న్యూస్: మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు వరంగ ల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం (రజతోత్సవం) భారీ బహిరంగ సభకు ఆదివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. ఉద్యమకారులు , సీఇయర్ నాయకులు కూటికంటి వెంకటేష్‌గౌడ్, సింగన్న బాలరాజ్, సిద్దులుయాదవ్, వెంకటనర్సయ్య తదితరుల ఆధ్వర్యంలో 4, 5వ డివిజన్‌ల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెల్లి సభలో పాల్గొన్నారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చి తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టిన ఘన త బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని వారు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. ప్రజలందరూ కేసీఆర్ వెంటే ఉన్నారని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు




కోరుకుంటున్నారని తెలిపారు. బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పోలాస అశోక్, పోలాస సాయికుమార్, బురుగు కృష్ణ యాదవ్, రాజు, మోహన్, మహిళాధ్యక్షురాలు మహేశ్వరి, యాకమ్మ, మల్లమ్మ, విజయ, విమల, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు ఉన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమం ప్రతి భారతీయుడు గుండె చప్పుడు

## - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రధాని మోడీ నిర్వహించే మంకీ బాత్ కార్యక్రమం ప్రతి భారతీయుడు గుండె చప్పుడు వంటిదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన మంకీ బాత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ నాయకత్వం దేశ అభివృఎద్ధికి మార్గదర్శకంగా నిలిచిందని, మంకీ బాత్ వేదికగా ప్రజల సమస్యలు, అభిప్రాయాలు నేరుగా తెలుసుకొని పరిష్కార మార్గాలు సూచించడం వల్ల ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రుద్రం శంకర్, మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి నందికొండ గీతారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, నరేష్ యాదవ్, లింగాల దశరథ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, యాదగిరి యాదవ్, అమరేశ్ ముదిరాజు, బీజేపీ డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా మోర్చ నాయకులు మంగ, కేసరి పద్మ, మాధవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో....

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలిన పార్టీ శ్రేణులు





కొండాపూర్,మేజర్ న్యూస్ : వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు తో కలిసి భారీ సంఖ్యలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తరలివెళ్లారు. అంతకు ముందు ఖాజాగూడలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం భారీ జన సందోహంతో డప్పుల చప్పుళ్లతో, బాణసంచా కాల్చుకుంటూ భారీ ఎత్తున సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, అతి త్వరలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్, కొండాపూర్ డివిజన్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సభ విజయవంతం

## శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భారస కార్యకర్తలు

## సభకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు -రవీందర్ యాదవ్



మియాపూర్,మేజర్ న్యూస్ : భారాస నిర్వహించిన రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి నుంచి తరలి వచ్చిన కార్యకర్తలు, ప్రజలకు బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆవిర్భావం 25 ఏళ్ల పండుగకు సైన్యంలా కదిలారని అన్నారు. పార్టీ జెండా ఆవిష్కరించి శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ ల నుంచి భారీ సంఖ్యలో బయలు దేరి తెలంగాణ సత్తా చాటారని కొనియాడారు. ఎన్ని ఇబ్బందులు పడినా సభా స్థలికి చేరుకొని పోరాట స్ఫూర్తిని చూపించారని స్పష్టం చేశారు. తెలంగాణ ఇంటి పార్టీ సంబరం అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. కేసీఆర్ చూపిన బాటలో మరోసారి నడుస్తామని రవీందర్ యాదవ్ అన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాస విజయం సాధిస్తుందని వరంగల్ సభ నిరూపించిందన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన సభ చరిత్రలో నిలిచిపోతుందని స్పష్టం చేశారు. తెలంగాణకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకోబోమని సభ చాటి చెప్పిందని వెల్లడించారు. శేరిలింగంపల్లిలోనూ తెలంగాణ ఇంటి పార్టీ సత్తా మరోసారి స్పష్టమైందని రవీందర్ యాదవ్ అన్నారు. కేసీఆర్ మార్గంలో, కేటీఆర్ డైరెక్షన్ లో నడుస్తూ శేరిలింగంపల్లిలో ప్రజా సమస్యలపై భారాస అలుపెరగని పోరాటం చేస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## రజతోత్సవ వేడుకలు జయప్రదం కావాలని ప్రత్యేక పూజలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న ఛలో వరంగల్ భారీ బహిరంగ సభకు బయలుదేరివెళ్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం ఛలో వరంగల్ రజతోత్సవ వేడుకలు జయప్రదం కావాలని కోరుతూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా...బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ రజతోత్సవ వేడుక సందర్భంగా ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆ పార్టీ ముఖ్య నాయకులు జెండా పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. మౌలాలి, ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తాలలో పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ ఉద్యమకారులు భాగ్యా నంద్ రావు, ఉస్మాన్, డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, సీనియర్ నాయకులు అమీనుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై తెలం గాణ, జై కేసీఆర్ నినాదాలు చేశారు. పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ రజతోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ..బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో 2001లో ఆవిర్భవించిన టీఆర్ ఎస్ పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందన్నారు. 10 ఏళ్ల తమ ప్రభుత్వ హయంలో అప్పటి సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో తెలంగాణను ప్రగతి పథం లో ముందుకు నడిపారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ పాలన మళ్ళీ రావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. టీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ అనేక అభి వృ ఎద్ధి, సంక్షేమ పథకాలు తీసుకుని వచ్చి ప్రజల గుండెల్లో నిలిచారని చెప్పారు. అనం తరం వారు మౌలాలి నుంచి వరంగల్ లో నిర్వహించే పార్టీ రజోతత్సవ సభకు వాహ నాలతో ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపా ధ్యక్షుడు ఆదినారాయణ ముదిరాజ్, జాయింట్ సెక్రటరీ జోగు శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ నాయుడు, ఉపా ధ్యక్షులు బుద్ధి నర్సింగ్ రావు, సంతోష్ గుప్తా, సాధిక్, గౌలీకర్ శైలేంధర్, దినేష్ కుమార్, అజయ్ గౌడ్, సునందరావు, బాల్ రెడ్డి, నవాబ్,అలీమ్, మదన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# డెర్మటోసర్జరీకి పెరుగుతున్న ప్రాధాన్యం

- నైపుణ్యాలను వైద్యులు మెరుగుపరుచుకోవాలి
- కిమ్స్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ భాస్కరరావు సూచన
- ఆస్పత్రి ఆధ్వర్యంలో డెర్మటోసర్జరీపై వర్క్షాప్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:డెర్మటాలజీ విభాగంలో డెర్మటోసర్జరీ అనే ఉప విభాగానికి ప్రాధాన్యం బాగా పెరుగుతోందని, ఈ విషయంలో నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచు కుంటేనే రోగులకు మెరుగైన ఫలితాలను అందించగలమని కిమ్స్ ఆస్పత్రి సీఎండి డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అన్నారు. కిమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో ఆదివారం ఏసీఎస్(ఐ) ఈసీ, అకాడమీ సమన్వయంతో డెర్మటోసర్జరీపై వైద్యుల కోసం ఒక వరాప్ నిర్వహించారు. ఇందులో ప్రధానంగా కుట్లు వేసే టెక్నిక్లపై అక్కడికక్కడ కూడా పలువురు డెర్మటాలజిస్టులకు శిక్షణ ఇచ్చారు. రోజువారీ ప్రాక్టీసులో అభివృాఎద్ధి చెందుతున్న డెర్మటో సర్జరీ.. ప్రెసిషన్, ప్యాషన్, ఎక్సలెన్స్ అండ్ ప్రోగ్రెస్ అనే ఇతివృాఎత్తంతో ఈ సదస్సు నిర్వహించారు. భారత్, నేపాల్ దేశాల నుంచి సుమారు 300 మందికి పైగా డెర్మటాలజిస్టులు ఈ వరాప్లో పాల్గొని, తమ శస్త్రచికిత్సా నైవుణ్యాలను పెంచుకునేందుకు దీన్ని సమర్థంగా ఉపయోగించుకున్నారు. ఈ వరావ్క డాక్టర్ కొణతం రాజ్యలక్ష్మి నేతృాఎత్వం వహించారు. ఆమెకు డాక్టర్ అంచల పార్థసారథి, డాక్టర్ ఏఎస్ కుమార్ మార్గదర్శకత్వం వహించారు. అనుభవజ్ఞులైన జాతీయ, స్థానిక వైద్యులు డాక్టర్ నితిన్ జైన్, డాక్టర్ యోగేష్ భింగ్రాడియా, డాక్టర్ నందిత, డాక్టర్ నితిన్ బార్దే, డాక్టర్ మానస్ రంజన్ వుకాన్, డాక్టర్ తేజస్విని సలుంకే, డాక్టర్ ఆనంద్ వగ్గు, డాక్టర్ జ్యోత్స్న గంప, డాక్టర్ రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.జాతీయ వరాప్ సమన్వయకర్తగా డాక్టర్ టి. శిరీష కీలకపాత్ర పోషించారు.పలువురు యువవైద్యులు కూడా ఈ వరావ్క సమన్వయం చేశారు. వారిలో డాక్టర్ శ్రుతి కొండవీటి, డాక్టర్ మానవి, డాక్టర్ మనోజ్ఞ, డాక్టర్ రీతూ గుజ్రాల్, డాక్టర్ జి.జ్యోత్స్న, డాక్టర్ ప్రణీత, డాక్టర్ శ్రుతి కొడాలి తదితరులు ఉన్నారు.

## ఖాళీ ప్లాట్లను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : రామచంద్ర నాయక్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ రాజీవ్ గృాఎహకల్పలో ఖాళీగా ఉన్న ప్లాట్లను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలకు ఆ ప్లాట్లను కేటాయించేటట్లు చూడాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన రాజీవ్ గృాఎహకల్పలో స్థానికులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ వారు కేటాయించిన లబ్ధిదారులు ముందుకు రాకపోవడంతో ఖాళీగా వదిలేసిన పాట్లను కొందరు టీఆర్ఎస్, ఇతర పార్టీ నాయకులుగా చెలమణి అవుతున్న నాయకులు ఈ దారుణాలు పాల్పడుతున్నారని తెలిపారు. ఇల్లు లేని వారికి ఇల్లు ఆశ చూపించి ఒక్కొక్క ప్లాట్ కి రూ.5 లక్షల రూపాయల నుండి రూ. 8 లక్షల రూపాయల వరకు అమ్మి సొమ్ము చేసుకుని దర్జాగా లగ్జరీకారులో విలాసవంతమైన జీవితం గడువుతున్నారని అన్నారు. ప్రభుత్వం కట్టించిన ప్లాట్లను దొడ్డిదారిన అమ్ముకొని సొమ్ము చేసుకున్న నాయకుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఏ ఆధారాలు లేకుండా అన్ని శాఖల బ్యాంకు వారు అలాట్మెంట్ కాని వారికి మూడు నుండి నాలుగు లక్షల రూపాయలకు వసూలు చేస్తూ ధనవంతులకే, ఇండ్లు ఉన్నవారికి ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇన్ని జరుగుతున్న అటు కలెక్టర్ కార్యాలయం అధికారులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే లబ్ధిదారులకు కేటాయించినటువంటి ప్లాట్లను స్వాధీనం చేసుకొని ఇల్లు లేని అర్హులైనటువంటి అసలైన నిరుపేదలకు ఇల్లు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృాఎహకల్ప కాలనీలో మహిళలు కాలనీ వాస్తమ్యలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో రజతోత్సవ వేడుకకు ఉవ్వెత్తున తరలి వెళ్లిన గులాబీ దండు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ రజతోత్సవ పండుగకు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు నాయకత్వంలో గులాబీ దండు ఉవ్వెత్తున తరలి వెళ్లారు. ఆదివారంఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరాతో కలిసి కెపిహెచ్బీ ధనలక్ష్మి సెంటర్ లో జెండా ఆవిష్కరణ చేసి రజతోత్సవ సభకు భారీగా నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.పవన్ కుమార్, పాతూరి గోపి, పట్లోల్ల రాజశేఖర్ రెడ్డి, వలవల నాయుడు, బాలాజి, మండవ రాధే శ్యామ్, మల్లవరపు శరత్ కుమార్, తిరుపతి రావు, అనిల్ నీంకర్, బైరోని లక్ష్మణ్, జాన్ మొజెస్, లక్ష్మి రాజు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణే ఏజండాగా నిలిచి గెలిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణే జెండాగా తెలంగాణే ఏజండాగా నిలిచి గెలిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీ పూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వరంగల్ బీఆర్ఎస్ సభకు భారీ కాన్వాయ్ లో బయలదేరారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ కోసమే వుట్టిన పార్టీ, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ, తెలంగాణను సాధించిన పార్టీ, పదేండ్లు తెలంగాణను అభివృాఎద్ధి చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణే జెండాగా ఎంతో కృాఎషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ కాలనీలో క్యాండిల్ ర్యాలీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం వద్ద జరిగిన పాకిస్తాన్ ఉగ్ర వాదుల దాడిని ఖండిస్తూ ఆదివారం సాయం త్రం మౌలాలి జవహర్ నగర్ లో కాలనీ వాసు లు నిరసన వ్యక్తం చేశారు. చనిపోయిన మృాఎతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ క్యాండిల్ లైట్ ర్యాలీ నిర్వహించారు. కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన ఈ కార్యక్ర మంలో 139 డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ఉమేష్ సింగ్, కాలనీ ప్రెసిడెంట్ నారాయణ, జాన్, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పప్రాద్, ముత్యం రెడ్డి, సోమా రాములు, వెంకటప్ప య్య, మల్లేష్ గౌడ్, కొండయ్య, శ్రీశైలం, అన్నపూర్ణ, అంజుబాయ్, లక్ష్మినర్సమ్మ, పద్మ, మాధవి, పద్మావతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పురం కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ

### పహల్గామ్ మృతులకు కాలనీల వాసుల నివాళ్లు
### హాజరైన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకాశ్మీర్లోని పహల్గామ్ పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై దేశంలో ఉగ్రవాదాని తావులేకుండా చేయాలని, మానవాళికి వ్యతిరేకంగా జరిగే ఇటువంటి అనారిగత చర్యలను ఎట్టి పరిస్థితులోలను సహించేది లేదని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీధర్రెడ్డి, పాశం విఠల్రెడ్డి, చిగురింత సికిందర్రెడ్డి, బాకారం నర్సింహ్మారెడ్డి, కల్లాల అరవింద్రెడ్డి, మరికంటి శ్రీనివాస్రెడ్డి, కల్లు విషువర్ధన్రెడ్డి, గోలి ప్రభాకర్రెడ్డి, గుజ్జా సురేందర్రెడ్డి, కొప్పుల జంగయ్యగౌడ్, సత్తు వెంకటరమణారెడి నందికొండ వెంకట్రెడ్డి, వెదిరె శ్రీనివాస్రెడ్డి, మెండు పురుషోత్తంరెడ్డి, నరేందర్, కల్లు శ్రీనివాస్రెడ్డి, కంది నర్సింహ్మారెడ్డి, మాదిరెడ్డి సత్తిరెడ్డి, బిజెపి నాయకులు సురేష్, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలి వెళ్లిన ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించబోయే బిఆర్ఎస్ పార్టీ సభకు తెలంగాణ ఉద్యమ కారులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్ళడం జరిగింది.

## పదేండ్ల కేసీఆర్ పాలన స్వర్ణయుగం : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పదేండ్ల కేసీఆర్ పాలన స్వర్ణయుగం అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ నుంచి వరంగల్ బహిరంగ సభకు మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు రజతోత్సవ సభ సందర్భంగా మాధవరం నగర్ కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించుకొని డివిజన్ లో డప్పు వాయిద్యాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి సభ ప్రాంగణానికి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి మాట్లాడుతూ కేసీఆర్ గారు 14 ఏళ్ల పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలు రాష్ట్రాన్ని పాలించి అభివృద్ధి చేయలేకపోయారని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల్లో ప్రజల వ్యతిరేకత తెచ్చుకున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు అందరూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, విద్యార్థి విభాగం నాయకులు, కెసిఆర్ అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 'విజయమాధవి' డ్యాన్ డే వేడుకలు..




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయమాధవి కిషోర్,విధిసాయిజ- ఆధ్వర్యంలో ఇంటర్నేషినల్ డ్యాన్స్ డే సెలబ్రేషన్స్ తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగింది.ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి, హెల్త్ ఫిట్‌నెస్ మోటివేటర్ అను ప్రసాద్,ఫిల్మ్ యాక్టర్ జెమిని సురేశ్,ఫిల్మ్ యాక్టర్ సంపూర్ణేశ్‌బాబు,ఫిల్మ్ యాక్టర్ సతీశ్ మావ,టీవీన్యూస్ ఛానల్ ప్రోగ్రామ్ ప్రొడ్యూసర్ ప్రభంజని దేవి అతిథులుగా పాల్గొన్నారు.సుమారు 11మంది నృత్యగురువులను సత్కరించారు. వారి శిష్యబృందం ప్రదర్శించిన నృత్యాంశాలు అలరించాయి. సుధాకరరెడ్డి, పి.హర్షిత నాగిని,ఎం.కిరణ్మయి, లతామోహన్,వనిత హరిబాబు ,వారణాసి లక్ష్మి, అంజలి పటేల్ సంపతిభారతి.వంజాల నివృతి-నృత్యగురువులుఈవేడుకలో పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ...కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం వద్ద జరిగిన పాకిస్తాన్ ఉగ్ర వాదుల దాడిలో చనిపోయిన మృత వీరు లకు శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలా లి బాహర్ ఫంక్షన్ హాల్ వద్ద క్యాండిల్ లైట్ ర్యాలీ ప్రారంభమై, మౌలాలి కమాన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్య లో హిందూ ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రజలు అందరూ పాల్గొని భారత దేశ ఐక్యతను చాటుకున్నారు. ర్యాలీలో..' హమ్ పూరా ఏకే హై, హిందూ ముస్లిం భాయి భాయి, పాకిస్తాన్ డౌన్ డౌన్' అని నినదిస్తూ టెర్రరిస్ట్ ల అరాచకాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు బి కే శీను, 140 డివిజన్ అధ్యక్షుడు సంపత్ గౌడ్, 137 డివిజన్ ప్రెసిడెంట్ పంజ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అరుణ్ గౌడ్, వెంకన్న, హమీద్ భాయ్, అలీజాన్, రోషన్, ఫరూక్, యూసుఫ్, సత్తన్న, మంద భాస్కర్, చందు, నరసింహా, సలీం, మల్లేష్, జగదీష్, షకీల్, మహిళా నాయకురాలు ఆశ, ఇందిర, భాగ్య రాణి, మహిమదా మేడం, జాన్సి, సునీత, పద్మ ,యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, నాని, అజయ్ రాజ్, లడ్డు, శ్యామ్, సురేష్, వంశీ, నిఖిల్, వరుణ్, శశి, శివ ,భరత్, రమేష్, బబ్లు పాల్గొన్నారు




## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ అమ్మవారి సేవలో కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ చంపాపేట్ గ్రామ దేవతలు శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ అమ్మవార్ల 9 వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వంగా మధుసూదన్ రెడ్డి నీ సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. చంపాపేట్ డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని అమ్మ వారిని కోరినట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు మెట్టు వెంకట్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శ్రవణ్ కుమార్, యుగేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, రాంపురం శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో ఘనంగా బీజేపీ సర్వసభ సమావేశం

▶▶ స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలి

▶▶ కొంపల్లి బీజేపీ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆదివారం కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్‌లో సంఘటన సంచరణ (పార్టీ సంస్థగత నిర్మాణం) సమావేశాన్ని కొంపల్లి బీజేపీ శాఖ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఇటీవల పహల్గాంలో టెర్రరిస్టుల చేతిలో దారుణ హత్యకు గురైన యాత్రికుల ఆత్మ శాంతికోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించి, అనంతరం పార్టీ భవిష్యత్ ప్రణాళిక, కార్యవర్గ విస్తరణపై వివిధ బాధ్యతలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ పార్టీ గత 10 సంవత్సరాల నుండి క్రమంగా అభివృద్ధి



చెందుతుందని, అందుకు నిదర్శనమే మల్కాజ్‌గిరి పార్లమెంట్ గెలుపు అని, పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా నిర్మాణం జరిగితేనే రాబోయే స్థానిక ఎన్నికలలో మనం విజయ దుందుభి మోగించగలమన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త సంసిద్ధమై ఉండాలని, మనకు అందగా అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సమకూర్చడానికి ఎంపీ ఈటల రాజేందర్ ఉన్నారని, ఆయన అడుగుజాడల్లో పనిచేస్తూ కొంపల్లి గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం బీజేపీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మనసులో మాట (మన్‌కీ బాత్) కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్దన్ రెడ్డి, ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్, గిరిజన మోర్చా నాయకులు శంకర్ నాయక్, అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి, చక్రధర్, నర్సింగ్ రావు, మహేశ్వర్ రెడ్డి, మధు, మహేందర్ సాగర్, మురళీ కృష్ణ, ప్రకాష్ రావు, మున్సిపాలిటీ బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు రాందేవ్ రావు ఆసుపత్రి చేస్తున్న సేవలు అభినందనీయం వడ్డేపల్లి రాజేశ్వరరావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాందేవ్ రావ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య తనిఖీ (చెకప్) రక్త పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ అతి తక్కువ ధరలో ఉచితంగా కార్మికులకు అందిస్తున్నందుకు ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు.ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పారిశుద్ధ కార్మికులకు తెలియజేశారు. అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసి వారిని సంతోషపరిచినందుకు రాందేవరావ్ సీఈఓ యోబు ఆధ్వర్యంలో హాస్పిటల్ యాజమాన్యం వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ప్రజల సౌకర్యార్థం హాస్పటల్ అభివృద్ధికై భవిష్యత్తులో మా వంతు సహకారం హాస్పిటల్ యాజమాన్యం వారికి కచ్చితంగా ఉంటుంది అని వారితో కలిసి ప్రజలకు సేవలు అందిస్తామని రాజేశ్వరరావు తెలియజేశారు.

## భక్తి పాటలు...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :చీర్యాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి 17 వ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వర వాహిని విద్యామందిర్ విద్యార్థులు భక్తి పాటల తో సంగీత విభావరి నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న పిల్లలు ప్రేక్షకుల ను అలరించారు. ఈ కార్యక్రమం లో స్వర విద్యా మందిర్ డైరెక్టర్ సంజయ్ భరద్వాజ్ మరియు ప్రసన్న లక్ష్మి లు పాల్గొన్నారు.

# తెలుగు భాషా పరిరక్షణకు రణభేరి

## తెలుగు భాషా పరిరక్షణ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు, కొత్త కమిటీ ఏర్పాటు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు భాషా పరిరక్షణకు పౌర సమాజం, విద్యావేత్తలు, భాషాభిమానులు ఒక్కటవుతామని స్పష్టం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆదివారం జరిగిన తెలుగు భాషా పరిరక్షణ ఐక్య కార్యాచరణ సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తెలుగు భాష యొక్క ప్రాధాన్యతను వివరించారు.

**భాషా పరిరక్షణలో కీలక తీర్మానాలు** .. ఈ సమావేశంలో తెలుగు భాషను ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు ప్రథమ భాషగా తప్పనిసరిగా బోధించాలని నిర్ణయించారు. సంస్కృతాన్ని మాత్రం దేవనాగరి లిపిలోనే బోధించాలన్న తీర్మానం ఈ సమావేశంలో కీలకమైంది. తెలుగుకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి దీర్ఘకాలిక ఉద్యమం అవసరం, అని వక్తలు చెప్పారు.

**సంస్కృతం బోధనపై ఆవేదన,,**ఇంటర్మీడియట్ స్థాయిలో సంస్కృతాన్ని తూ ... తూ మంత్రం మాదిరి బోధించడం, ఆ తరగతుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగును కాపాడుకోవడమే కాకుండా సంస్కృత బోధనలోనూ ప్రమాణాలు పాటించాలని వారు సూచించారు.

**తెలుగు పరిరక్షణ కమిటీ ఎన్నిక..** ఈ సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్లుగా ఆచార్య సి. కాశీం, డా. వెల్దండి శ్రీధర్, డా. సంగి రమేష్ నియమితులయ్యారు. సలహాదారులుగా డా. నందిని సిధారెడ్డి, ప్రొ. బన్న ఐలయ్య, ప్రొ. ఉమా మహేశ్వర్ రావు తదితరులు వ్యవహరించనున్నారు.

**తీర్మానాల అంశాలు...** 1. ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తెలుగు తప్పనిసరి సబ్జెక్టుగా ఉండాలి. 2. ప్రాథమిక స్థాయిలో ప్రత్యేక తెలుగు ఉపాధ్యాయులను నియమించాలి. 3. ద్వితీయ భాషల సిలబస్లో ఏకరూపత కలిగించాలి. 4. ప్రైవేటు కళాశాలల్లో తప్పనిసరిగా తెలుగు ద్వితీయ భాషగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. 5. తెలుగు విద్యార్థులకు పోటీ పరీక్షల్లో బోనస్ మార్కులు ఇవ్వాలి. 6. సంస్కృతం బోధన, పరీక్షలు దేవనాగరి లిపిలోనే నిర్వహించాలి.
7. టెట్ పరీక్షలో తెలుగు పేపర్ను ప్రవేశపెట్టాలి. 8. తెలుగు పండిత శిక్షణ కళాశాలలను తిరిగి ప్రారంభించాలి.

**భవిష్యత్ కార్యాచరణ...**మన భాష మన హక్కు పేరుతో తెలుగు పరిరక్షణ ఉద్యమాన్ని తెలంగాణ అంతటా విస్తరించనున్నామని, భవిష్యత్లో మరిన్ని కార్యాచరణలు చేపడతామని వక్తలు తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, జీవోలు అమలు చేయించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.
తెలుగు భాషకు దీర్ఘకాలిక వ్యూహంతో కూడిన పరిరక్షణ ఉద్యమం మొదలైందని, ఇది ప్రతి తెలుగువారి ఆత్మగౌరవ పోరాటమని స్పష్టం చేశారు.

## మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ బ్లడ్ డోనేషన్ క్యాంప్కు అనూహ్య స్పందన

- స్వచ్ఛందంగా విచ్చేసి రక్త దానం చేసిన యువత
- రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, ఎసిపి కాశిరెడ్డి
- సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ సేవలను కొనియాడిన వక్తలు




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసమాజ హితం కోరుతు సేవా కార్యక్రమాలే ధ్యేయంగా పనిచేస్తున్న మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్లో సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంప్కు విశేష స్పందన వచ్చింది. యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేశారు. శాసనమండలి సభ్యులు గోరెటి వెంకన్న, వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి, సిటీ కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వర్రావులు ప్రారంభించిన ఈ రక్తదాన శిబిరంలో ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజులు, పెళ్లి రోజుల సందర్భంగా ఆడంబరాలకుపోకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎసిపి కాశీరెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం ఇతర దానాల కంటే చాలా గొప్పదన్నారు. మానవుడు రక్తదానం చేయడం వల్ల చాలా మందికి సహాయ పడుతుందన్నారు. ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ర క్తదానం చేయాలని సూచించారు. సభాధ్యక్షులు డా. కోయి కోటేశ్వర్రావు మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరు బాద్యతగా స్వీకరించాన్నారు. సమాజ హితం కోరుతు చేపూరి శంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయమని, శంకర్ను స్ఫూర్తిగా తీసుకొని యువత సామాఇక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ కాలనీ వాసులు రాంచందర్గౌడ్, చేపూరి సునీత, ట్రాఫిక్ సి.ఐ నాగమల్లు, కట్ట బాలరాజు, నాగేశ్వర్రావు, శ్యామ్గౌడ్, కాలనీ అధ్యక్షులు వి. గన్న, చేపూరి రాజు, చెన్నోజు శ్రీనివాస్, విజయ్, అబ్దుల్గని, వెంకటేశ్వర్లు, రాము, మల్లారెడ్డి, ప్రదీప్, కరుణ, సంతోష్, సొసైటీ సభ్యులు సునీత, యోగిత, బన్నీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచి బిసి ఉద్యమం

### సకల జనుల సమ్మె లాగా 42 శాతం రిజర్వేషన్ల సాధన సమ్మెలు

### సన్నాహక సమావేశంలో 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సొంత జిల్లా నుంచి బిసి ఉద్యమం ప్రారంభం అవుతుందని 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కొల్లాపూర్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు, బిసి కులాల సంఘ నాయకులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, శివార్చక వియ్ కుమార్, మల్లికార్జున్, శివశంకర్ యాదవ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా కేంద్రాలలో నిరహార దీక్షలు చేపడతామన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మెలాగా 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు బీసి కులాలతో సమ్మెలు, రిలే నిరహార దీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతామన్నారు. అనంతరం కల్లాపూర్ తాత్కాలిక కమిటిని ఎన్నుకున్నారు.

## నూతన సిసి రోడ్లు పనులు ప్రారంభం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ 4వ డివిజన్లో ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న రోడ్డు మరమ్మత్తు, నూతన రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ పనుల కోసం సహకరించిన కుత్బుల్లపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలను హనుమంతు రెడ్డి, కొలను రాజశేఖర్ రెడ్డి, కమీషనర్ సాబిర్ అలికి, ఎన్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బందికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, మద్ది నారాయణ రెడ్డి, కాలనీవాసులు పవన్, శివ, సుబ్బు, మహమ్మద్, యుగేంధర్ రెడ్డి, చంద్రశేఖర్, రమేష్ , రాఘవేంద్ర, రామారావ్ , మల్లేశ్వర రావ్, శ్రీనివాస్ రావ్, శ్రీధర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వనస్థలి నుంచి వరంగల్కు వంద మందితో చింతల రవికుమార్

### రజతోత్సవ సభకు ఉత్సాహంతో ఉరుకుల, పరుగు

### మళ్లీ సారే రావాలి – గులాబీ జెండా ఎగరాలి : చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభారత రాష్ట్ర సమితి రజతోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి సభ రజతోత్సవ సభకు ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో వంద మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వనస్థలిపురంలో కార్యకర్తల ర్యాలీని ప్రారంభిస్తు సూచనలు చేసిన చింతల రవికుమార్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి యువత సన్నద్ధం అవుతుందని, వచ్చిన వంద రోజుల్లోనే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆగం చేసిన కాంగ్రెస్ను గెలిపించి తప్పు చేశామని ప్రజలు ఆంధోళన చెందుతున్నారన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో పదిలంగా ఉన్నామని, కాంగ్రెస్ పార్టీ మోస పూర్తి వాగ్దానాలతో మోసపోయిన ప్రజలు ఇంటిపార్టీనే తెలంగాణకు శ్రీ రామరక్ష అంటు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి నాయకత్వంలో వనస్థలి నుంచి వరంగల్ సభకు తరలి వెలుతున్నట్లు చింతల రవికుమర్ తెలిపారు. తరలి వెళ్లిన వారిలో బిఆర్ఎస్ నాయకులు లగ్గోని శ్రీదర్గౌడ్, ఆనంద్రాజ్, రాజునాయీా, కిషోర్కుమార్, విజయ్, పెద్ద ఎత్తున కాలనీల వాసులు పాల్గొన్నారు.

## రాజతోత్సవ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించాబోయే బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ బహిరంగ సభకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజ ముదిరాజ్, కాసాని సుధాకర్, రవి కిరణ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, మాజీ కో– ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం ప్రజాప్రతినిధులతో కలిసి ప్రగతి నగర్, బాచుపల్లి, నిజాంపేట్ లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, సభకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయూష్ కార్వాన్ డిస్పెన్సరీ శాఖ తరపున హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమానికి నగరవాసుల నుంచి విశేష స్పందన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ఆయూష్ శాఖ ఆదేశాలమేరకు ఆయూష్ శాఖ ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ కార్వాన్ శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా కార్వాన్ పరిసరాల్లోని శ్రీసరస్వతి శిశు మందిర్ హైస్కూల్‌లో,కుల్సుంపురా పార్కు,కార్వాన్ అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రత్యేకంగా న్యూట్రి షియన్,ఏనిమియా,యోగాలను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన్న వారికి సంపూర్ణ ఆరోగ్యంపై తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి,క్లుప్తంగా వారికి తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డా. సి.నర్మద,డా. ఈ. లక్ష్మిదేవి,ఫార్మసిస్ట్ బి. వీరామణి,సిబ్బంది జహూర్ ,సి. వీరన్న, లక్ష్మి, యోగా ఇన్‌స్ట్రక్టర్,ఆశా వర్కర్స్‌లు పాల్గొన్నారు.





## గండిమైసమ్మలో బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



కొంపల్లి, మేజర్‌న్యూస్ః దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన గండిమైసమ్మలోని ఆదిత్యబ్రహ్మ వర్క్ షాప్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంఛార్జ్ గా దండుగుల వెంకటేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విఘ్నేశ్వర్ చారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి. శ్యాంరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కలిసి పనిచేయాలని, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అందరి సహకారంతో సకాలంలో స్పందించి పోరాడే సరైన టీమ్‌ను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ పూర్తిస్థాయి కమిటీకై వివిధ బాధ్యతల కోసం ఆశావహుల పేర్లు అందరి సమక్షంలో సేకరించి రాష్ట్ర పార్టీకి పంపించడం జరిగిందని అధ్యక్షులు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఏ. శ్రీశైలం యాదవ్, మున్సిపాలిటీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, ఆకుల మల్లేష్, మాజీ ఉపాధ్యక్షులు పిట్ల లక్ష్మణ్, మాజీ జీఎస్‌లు శ్రీనివాస్ యాదవ్, ఆర్. నర్సింహాచారి, భాను గౌడ్, అతీష్ బాబు, ఎస్టీ మోర్చా నాయకులు వెంకటేష్ నాయక్, శ్రీను నాయక్, ఎన్. రోజా, నవీన్ కుమార్, చిన్నా, రాజ్ కుమార్, శ్రీధర్ గౌడ్, క్యాసారం రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాజా కిచెన్ - రుచి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు పరిపూర్ణ నిదర్శనం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ప్యూర్ వెజిటేరియన్ రెస్టారెంట్ "తాజా కిచెన్" మరో మైలురాయిని సాధించింది. రెండు లక్షల మందికి పైగా సభ్యులు కలిగిన "ఫుడీస్ ఇన్ హైదరాబాద్ రీ లోడెడ్" గ్రూప్‌కు చెందిన సుమారు 20 మంది ఫుడ్ లవర్స్, తాజా కిచెన్ అమీర్‌పేట్ బ్రాంచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు తాజా కిచెన్ పరిచయం చేసిన సౌత్ ఇండియన్ మినీ థాలీని ప్రారంభించారు.తాజా కిచెన్ ఫౌండర్ విఘ్నేశ్ మన్నే, అతిథులకు స్వయంగా కిచెన్ టూర్ నిర్వహిస్తూ, ప్రపంచ స్థాయి హైజీన్ ప్రమాణాలు మరియు పరిశుభ్రతా విధానాల్ని వివరించారు. రెస్టారెంట్ లో ఉచితంగా అందించబడుతున్న ఆర్వో నీటి పై అతిథులు ప్రత్యేకంగా ప్రశంసలు అందించారు. (ఇక్కడ బాటిల్ వాటర్ విక్రయించడం జరగడం లేదు.)అదేవిధంగా, స్టెరిలైజింగ్ మిషన్ల ద్వారా గ్లాసులు, ప్లేట్లు శుభ్రం చేసే విధానాన్ని ప్రత్యక్షంగా చూసి అతిథులు హోటల్ యాజమాన్యం పై ప్రశంసల వర్షం కురిపించారు. ఎకో ఫ్రెండ్లీ బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్ వినియోగం కూడా ప్రత్యేక అభినందనలు అందుకుంది. ఈ టూర్ లో పాల్గొన్న ప్రతి ఫుడీ, తాజా కిచెన్ ప్రామాణికత, పరిశుభ్రత, సత్యనిష్ఠపై మక్కువతో అభినందనలు తెలిపారు. "స్వచ్ఛత, రుచి, పర్యావరణ హితం" అన్న నినాదానికి నిజమైన ప్రతిరూపంగా తాజా కిచెన్ నిలిచిందని వారు ఏకభిప్రాయం వ్యక్తం చేశారు.

## జగద్గిరిగుట్ట నుంచి వరంగల్ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



కొంపల్లి, మేజర్‌న్యూస్ః నిన్న వరంగల్‌లో జరిగిన భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల భారీ బహిరంగ సభకు ఆదివారం ఉదయం 126 డివిజన్ జగద్గిరిగుట్ట నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో వరంగల్‌కు బయలుదేరివెళ్లారు. ముందుగా జగద్గిరిగుట్టలోని మగ్దూంనగర్‌తో పాటు పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమాల్లో కార్పొరేటర్ జగన్ ముఖ్య అతిథిగా విచ్చేసి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్ద ఎత్తున జై తెలంగాణ.. జై కేసీఆర్.. అంటూ నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ జగన్ వరంగల్ సభకు తరలివెళ్లారు.

## గాయని భువనరాధకు ఆత్మీయ సత్కారం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఉష మ్యూజిక్,కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'ఆకాశం ఏనాటిదో అనురాగం ఆనాటిది'సినీసంగీత విభావరి ఘనంగా జరిగింది. ఎస్.భువనరాధకు ఆత్మీయసత్కారం జరిగింది.సంస్థ కార్యదర్శి మల్లాది ఉష ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఈ వేడుక జరిగింది. యాంకర్,సింగర్,ఆర్గనైజర్ భువనరాధ. బహుగళగాయని(2024),జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అవార్డు, రాష్ట్రస్థాయి మహిళా ప్రతిభాపురస్కారం 2025, ఇంటర్నేషినల్ వెబ్ వరల్డ్ రికార్డులను భువనరాధ సొంతం చేసుకోవడం విశేషం!

## కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడిని ఖండిస్తు ర్యాలీ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని ఖండిస్తు రాయాస్ వెల్ఫర్ అసోసియేషన్ వివేక్ నగర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో ర్యాలీ ముషీరాబాద్ లోని గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి వివేక్ నగర్లో శ్రీ త్యాగరాయగాన సభ నించి ఆంధ్రా బ్యాంక్ వరకు ర్యాలీ టి గోపాల్ అధ్వర్యంలో తీయడం జరిగింది. ఈ ర్యాలీకి దోనేతి సత్యం, వాణి శాస్త్రి, పిఎన్ రావు, లక్ష్మీనారాయణ, గోవర్ధన్, రాజు అన్నిపార్టీలనించి నాయకులు జీహెచ్ఎంసీ కార్మికులు స్థానికులు ఇంకా ఇథారులు పాలుగొన్నారు

## గాజులు కొనని రోజున కథల సంపుటి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యువకవి, రచయిత, కథకుడు కె.పి.లక్ష్మినరసింహ కథల సంపుటి గాజులు కొనని రోజున ను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కాశీం ఆవిష్కరించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్రం సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ కెపి లక్ష్మి నరసింహ కథలు జీవితాల నుంచి వచ్చివని తెలిపారు. సమాజాన్ని పుట్టి పీడిస్తున్న అనేక సమస్యల్ని లక్ష్మి నరసింహ కథల ద్వారా తెలియజేశాడని అన్నారు. ప్రముఖ కవయిత్రి కొల్లాపురం విమల మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక సమస్యలకు లక్ష్మి నరసింహ మంచి పరిష్కారాలు చూపారని తెలిపారు. ప్రముఖ చరిత్ర పరిశోదకులు సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఐడియాలజీతో మంచి కథలు రాస్తున్న యువకుడు లక్ష్మి నరసింహ అని తెలిపారు. ఈ కథా సంపుటిని డా. సిద్దెంకి యాదగిరి పరిచయం చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ కథకుడు, విమర్శకులు వెల్దండి శ్రీధర్, తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్ కృష్ణ, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు తగుళ్ల గోపాల్, రామేష్ కార్తీక్ నాయక్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళపై అవగాహన సదస్సు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రామిక మహిళపై అవగాహన సదస్సు సుందరయ్య విజ్ఞానకేంద్రం బాగ్‌లింగంపల్లిలో నిర్వహించారు.హస్మిత ప్రచురణలు, హైదరాబాద్ ఉమెన్ రైటర్స్ ఫోరం,వృత్తిసంఘాల సౌజన్యంతో నిర్వహించారు. భండారు విజయ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పీఓడబ్ల్యూసంధ్య, గిరిజ పైడిమర్రి,ఇఎస్ ఆశాలత,డా.యు.వింధ్య,డా.బీవీ విజయలక్ష్మి,భాగ్యలక్ష్మి బీసీనేత,సిస్టర్ లిజి,అనూరాధ, అరుణ,జయ, సరస్వతి,డా.చిలుకాభాస్కర్ జుగాస్‌విలి,బ్రహ్మచారి, నాంపల్లిసుజాత,వి.శాంతిప్రభోద పాల్గొన్నారు.డొమస్టిక్ వర్కర్స్,భవననిర్మాణకార్మికులు,బీడీకార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు,చేనేత కార్మికులు,వ్యవసాయకూలీలు,మోచీవర్కర్స్,విశ్వకర్మ కార్మికులు,కుమ్మరి కార్మికులు..వీరిలో శ్రామికమహిళల బాధలు,వివక్షపై చర్చించారు. త్వరలో శ్రామిక మహిళలపై రచయిత్రులచే క థాసంకలనం తీసుకురానున్నట్లు సంపాదకులు భండారు విజయ పేర్కొన్నారు. ఒంటరి మహిళల జీవితాలపై వచ్చిన యోధ-కథాసంకలనం విజయోత్సవాన్ని కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో రచయిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పీఓడబ్ల్యూసంధ్య మాట్లాడుతూ శ్రామిక మహిళలు చేసిన పోరాటాలు,త్యాగాల వల్లనే మహిళాహక్కులు,ఉద్యోగులకు కావాల్సిన హక్కులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు.,

# దేవాలయాలపై రాజకీయాలు తగదు

- దాతలు, భక్తుల నిర్వహణలో గణేష్ టెంపుల్
- భగవంతుడికి, భక్తులకు సేవ చేద్దాం - ఆలయ అభివృద్ధిలో భాగస్వాములం అవుదాం
- దేవాలయాల నిర్వహణ - అభివృద్ధి కోసమే దుకాణ సముదాయాలు
- పని గట్టుకొని విమర్శలు చేయడం తగదు
- గణేష్ టెంపుల్ లో సమావేశంలో పలు దేవాలయ కమిటీల ప్రతినిదులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపూర్వ కాలంలో దేవాలయాల నిర్వాహణకు అప్పటి రాజులు ప్రభువులు దేవాలయం కొరకు కొంతమంది భూమిని ఇచ్చే వారు, భూమిపైన వచ్చిన ఆదాయంతో దేవాలయ నిర్వహణ జరిగేది. ప్రస్తుతం అటువంటి అవకాశం లేనందున దేవాలయంకు సంబందించిన స్థలములోనే కొంత భాగాన్ని దుకాణాల సముదాయానికి గాని లేదా కళ్యాణ మండపాన్ని గాని నిర్మించి దానిపైన వచ్చే ఆదాయంతో దూప దీప నైవేద్యాలు, దేవాలయాల నిర్వహణ పూజారుల జీతభత్యాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాదాపు అన్ని ప్రసిద్ధ కళ్యాణ దేవాయాల్లో మండపాలు, దుకాణ సముదాయాలు, సత్రాల నిర్వహణ జరుగుతున్న విషయం విదితమే. దీనిని ఏదో కొత్త విషయంగా కనిపెట్టినట్లుగా కొంత మంది వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆరోపణలు చేయడం తగదని, ఇది సమర్ధనీయం కాదని వనస్థలిపురం గణేష్ టెంపుల్‌లో జరిగిన మీడియా సమావేశంలో వనస్థలిపురం పరిధిలోని దేవాలయాల కమిటీల ప్రతినిధులు పేర్కొన్నారు. కమిటీలో ఉన్న సభ్యులు దేవాలయ నిర్వహణ సమర్ధవంతంగా చేస్తున్నారా లేదా అనే విషయాన్ని గమనించకుండా ఆయా కమిటీ సభ్యులు ఎంత కాలం ఉంటారు. అని వ్యక్తి గత విమర్శలకు పాల్పడడం సమంజసము కాదన్నారు. ఎవరైనా సరే దేవాలయంలో భక్తులకు, దేవునికి భక్తితో తమ వంతు విలువైన సమయాన్ని కెటాయించి సేవా కార్యక్రమాలలో పాల్గొని పని చేస్తే అటువంటి వారి పని తీరును చూసి దేవాలయ కమిటీలో చేర్చుకోవడం జరుగుతుందని, ఆ మాత్రం తెలుసుకోలేకుండా పనికి మాలిన ఆరోపణలు చేయడం తగదన్నారు. గణేష్ టెంపుల్ జమా ఖర్చుల వివరాలను ఎవరైనా దాతలు అడిగిన పక్షంలో వారికి వివరంగా వివరించడం జరుగుతుందన్నారు. దేవాలయాలలో పూజలకు ఖర్చులు అవుతున్నాయి, చర్చికి, మసీదుకు వెళితే ఖర్చు ఉండదు అని వితండ వాదనకి దిగుతున్నారని, మన హిందూ సంప్రదాయంలో విగ్రహారాదన అనేది ఒక బాగం అని, విగ్రహారాధన ఉన్నప్పుడు పూలదండలు వేయడం, అర్చన చేయడం, కొబ్బరికాయలు కొట్టడం, ప్రసాదాలు నివేదన పట్టెడం సహజం దీన్ని వక్ర బుద్ధితో చూడడం మంచి పద్దతి కాదని దేవాలయ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలలో దర్శనము ఉచితం, ప్రసాదం ఉచితమే, అన్నదానం ఉచితమే ఈ విషయాన్ని గమనించాలని, ప్రత్యేక అర్చనలు, ప్రత్యేక హోమాలకు మాత్రమే ఖర్చులు ఉంటాయని అవి కూడా భక్తుల కోరిక మేరకు అన్ని సదుపాయలు కల్పించడం కోసం మాత్రమే రుసుములు వ సూలు ఉంటుందని దానికి సంబందించిన ఆలయ కమిటీలు రసీదులు అందజేస్తుందని వాటి ద్వారా ఆలయ అభివృద్ధి, నిర్వహణ సాగుందన్నారు. ఈ విషయాలను దృష్టిలోపెట్టుకొని ఇక నుండి దేవాయలాలపై ఆరోపణలు మానుకోవాలని ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం ఆలయ కమిటి సభ్యులు, పలు దేవాలయాల ప్రతినిధులు హితవు పలికారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం చైర్మన్ బుద్దోలు అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్‌లు మిట్టా రామ్మోహన్, కంచి కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి డా. ప్రభాకర్, శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ టి. లక్ష్మారావు, శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, గణేష్ టెంపుల్ దేవాలయ కమిటి ప్రతినిధులు ఎల్. బాలేశ్వర్, వట్టం సురేష్, వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రాణాలకు తెగించి ఉద్యమిస్తేనే తెలంగాణ వచ్చింది : ఎమ్మెల్యే

## పార్టీ రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ ప్రాణాలకు తెగించి ఉద్యమిస్తేనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున వేలాదిమంది నాయకులు కార్యకర్తలు ర్యాలీగా తరలి వెళ్లారు. పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్తున్న వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ఆనాడు కెసిఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారని తెలంగాణలోని ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. 25 వసంతాల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అవమానాలకు, కష్టాలకు ఎదురొడ్డి నిలిచి తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు ముఖ్యమంత్రిగా కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్ది, దేశంలోనే అభివృాఎద్ధిలో మొదటి స్థానంలో నిలిపిన ఘనత ఆయనదే అన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక ,టెక్నాలజీ శాంతిభద్రతలు ఇలా అన్ని రంగాల్లో కూడా తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృాఎద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని రంగాలు కుంటూ పడ్డాయని, ఈ విషయాన్ని ప్రజలు గమనించారని తిరిగి మళ్లీ కెసిఆర్ గారికే పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. నియోజకవర్గం నుండి పార్టీ రజతోత్సవ సభకు తరలిన వారిలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు భారీ సంఖ్యలో ఉన్నారు.

**★పార్టీ శ్రేణులకు రజతోత్సవ శుభాకాంక్షలు : పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా..** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలకు బిఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా కె పి హెచ్ బీ ధనలక్ష్మి సెంటర్ లో సతీష్ అరోరా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రజతోత్సవ సభకు భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కె.పవన్ కుమార్, పాతూరి గోపి, పట్లొల్ల రాజశేఖర్ రెడ్డి, వలవల నాయుడు, బాలాజి, మండవ రాధే శ్యామ్, మల్లవరపు శరత్ కుమార్, తిరుపతి రావు, అనిల్ నీంకర్, బైరోని లక్ష్మణ్, జాన్ మొజెస్, లక్ష్మి రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు

# సద్వినియోగం చేసుకోవాలి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ




చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ పీజేఆర్ ఎన్క్లేవ్ రోడ్డు లో ఉన్న శిరీష నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ క్యాన్సర్ స్క్రినింగ్, ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ శిరీష నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్ష, ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయమని అన్నారు.క్యాన్సర్ మహమ్మారిని మొదటి దశలోనే గుర్తించి సరైన వైద్యం అందిస్తే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కిరణ్ ,శిరీష, వైద్య సిబ్బంది, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: జమ్ము కశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ డీర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన రెడ్డి పాల్గొన్నారు. ఉగ్రదాడిలో చనిపోయినవారికి ఆత్మశాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగదీష్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బి.ప్రకాష్ రెడ్డి, చీరిక నర్సిరెడ్డి, విజయేందర్, రమణారెడ్డి, ప్రముఖ, బుచ్చి రెడ్డి, ప్రశాంత్, కృా ఎష్ణ, మాణిక్ రెడ్డి, అమర్, గోవర్ధన్, ఆనంద్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఐవిఎఫ్ మహిళా విభాగ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ అడ్వైజరీ బోర్డు సెంట్రల్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా భార్య అమృాఎతమ్మ ఆత్మకు శాంతి కలగాలని అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కోకన్వీనర్, ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. కొత్తపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఐ వి ఎఫ్ మహిళా విభాగ్ ప్రధాన కార్యదర్శి మంజుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ ఫస్ట్ లేడీ ఉప్పల స్వప్న, ప్రెసిడెంట్ చందా భాగ్యలక్ష్మి, కోశాధికారి నళిని కుమారి, చీఫ్ అడ్వైజర్ మణిమాల, అడిషనల్ కోశాధికారి అర్చన, సేవాదళ్ చైర్ పర్సన్ పద్మజ, ఈసీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జోయా కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా సోనమ్ కపూర్ అహూజా

● లగ్జరీ వజ్రాల నగల ఆటోగ్రాఫ్ కలెక్షన్ ఆవిష్కరణ ● టాటా గ్రూప్కు చెందిన వజ్రాల నగల బొటిక్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : జోయా... పై ఎంబ్రేస్ పేరుతో ఒక ఆటోగ్రాఫ్ కలెక్షన్ ను సగర్వంగా పరిచయం చేసింది. ఇది ఈ లగ్జరీ బ్రాండ్ను సులభంగా గుర్తించే మార్గం. చక్కటి ఆభరణాలను అర్థవంతమైన వేరబుల్ ఆర్ట్ పీస్ల ద్వారా అనుభవించే విధానాన్ని పునర్నిర్వచించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ కాలాతీత సేకరణలోని ఉద్వేగభరితమైన ప్రతీక జోయా. ఇది మహిళలు తన అన్ని రంగులను సంతోషంగా ఆలింగనం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రతిరోజూ, ప్రతి క్షణం ఆమె అలాగే జీవిస్తుంది; ప్రతి వర్ణం, ప్రతి నీడ, ఆమె తన ప్రతి అంశాన్ని ప్రేమిస్తుంది; ఆమె తాను అయినందుకు కలిగిన ఆనందాన్ని సంబరంగా చేసుకుంటుంది; ఆమె కౌగిలిలో ఆమె సజీవంగా అనిపిస్తుంది. కాలాతీతమైన ఆకర్షణతో యవ్వనంగా ఉండే జోయా వారి పై ఎంబ్రేస్ ప్రతిరోజూ మిమ్మల్ని అప్రయత్నంగా ఎలివేట్ చేయడానికి రూపొందించిన నగల ద్వారా నిరాడంబరతలోని అందాన్ని కనుగొనడానికి ఒక ఆహ్వానం. ఈ సందర్భంగా జోయా బిజినెస్ హెడ్ అమ్రిత్ అహ్లూవాలియా మాట్లాడుతూ, మహిళలు జీవితంలో ఎన్ని పాత్రలు పోషించినా, తాము ఎలా ఉన్నామనే ఆనందాన్ని జరుపుకోగలగాలి అని మేము జోయాలో ఎప్పుడూ నమ్ముతున్నాము. ఈ కలెక్షన్ 'సజీవం' అని అర్థం వచ్చే జోయా ఆత్మకు వెళ్తుంది. పై ఎంబ్రేస్ స్వీయ-అంగీకారానికి చిహ్నంగా మారుతుంది, ఎందుకంటే మీరు ఎవరన్న విషయాన్ని గుర్తించి, మిమ్మల్ని మీరే కౌగిలించుకున్నప్పుడు, మీ సొంత చర్మంలో సౌకర్యవంతంగా ఉన్నప్పుడే మీరు నిజంగా సజీవంగా ఉంటారు అని చెప్పారు. సింబాలిక్ ప్రొడక్ట్ గా రూపొందించడం, ఈ సేకరణను మరింత విలువైనదిగా, నా హృదయానికి దగ్గరగా చేస్తుందని ప్రముఖ నటి సోనమ్ కపూర్ అహూజా అన్నారు. జోయాకు కొత్త బ్రాండ్ అంబాసిడర్గా తన స్నేహాన్ని స్థిరపరచుకున్నారు. ఈ కలెక్షన్ భావోద్వేగ సారం ఆమె వివరించే ప్రచార చిత్రంలో కనిపిస్తుంది. బంగారు ఆభరణాలను అలంకరించే విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన జోయా సమ్మె ఎంబ్రేస్‌లో 26 ట్రేడ్ మార్క్ డిజైన్లు ఉన్నాయి. సొగసైన గాజులు, బ్రేస్ లెట్లు, పెండెంట్లు, హై గ్లాస్ రింగ్ లు, చెవిపోగులు డిజైన్ లో సరళతను ప్రతిబింబిస్తాయి. ఇవి వారి కళానైపుణ్యంలో ముఖ్యమైనవి. సెల్ఫ్-ఎంబ్రేస్ భావోద్వేగ ప్రేరణ గొప్ప శిల్ప చైతన్యంతో ఇంజనీరింగ్ అద్భుతాల సమ్మేళనంతో నిరంతర ప్రవాహంగా ఉంటుంది. ప్లాటినం, రోజ్ గోల్డ్ కలయిక, సేకరణ గ్రాఫిక్ ఆధునికతను మరింత మెరుగుపరుస్తుంది. బంగారం, వజ్రాల కలయికలో సెల్ఫ్ ఎంబ్రేస్ను చిహ్నమైన నగలను ధరించవచ్చు. పై ఎంబ్రేస్ అనేది జోయా వారి డిజైన్ ఇన్నోవేషన్. ఇది ఒక ప్రముఖ నేపథ్యంలో ఒకే పియర్ ఆకారంలో ఉన్న వజ్రాన్ని కలిగి ఉన్న ఒక ప్రత్యేకమైన ఆకారవు గాజుగా ట్రేడ్ మార్క్ అయింది. ఒక్కటిగా లేదా జతగా ధరించే జోయా వారి పై ఎంబ్రేస్.. ప్రతి ఒక ఆభరణాల సేకర్తల వార్డ్ రోబ్ లో తప్పనిసరిగా ఉండవలసిన భాగం. ఇది మీ ప్రామాణికతలో సౌకర్యవంతంగా ఉండటానికి గుర్తు చేసే మెరిసే తాళిబొట్టు, స్వీయ-అంగీకారానికి చిహ్నం, మీ సంతోషకరమైన ఆత్మలో ఆనందించడానికి చిహ్నం.

# రాహుల్ ఛాతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## ప్రారంభించిన శేరిలింగంపల్లి ఇన్చార్జి రవికుమార్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ గౌలి దొడ్డిలో రాహుల్ ఛాతి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి ఇన్చార్జి రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకోవాలంటే కార్పొరేట్ ఆస్పత్రిలో డబ్బులు వెచ్చించి వైద్యం చేయించుకునే స్థితిలో లేక చాలామంది పేదవారు ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. ఇలాంటి హాస్పిటల్ ముందుకు వచ్చి ఉచిత టెస్టులు, ఉచితంగా మందులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ ఆస్పత్రి యజమాన్యాన్ని అభినందించారు. ఈ ఉచిత వైద్య క్యాంపులో బీపీ, షుగర్, లివర్ టెస్ట్, కిడ్నీ టెస్ట్, కొలెస్ట్రాల్, ఐరన్ టెస్ట్ లాంటి ఉచితంగా టెస్టులు చేసి వాటికి అనుగుణంగా మందులు అందించారు. స్థానిక పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని రవికుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ చైర్మన్ రాహుల్, ఆయన సతీమణి నీలిమ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ రాజు, సీనియర్ నాయకులు సీతారామరాజు, కృష్ణంరాజు , రమా, శోభ, వినయ్ ,శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్, డైమండ్స్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను తమ కస్టమర్ల కోసం ప్రకటించింది. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి, అడ్వాన్స్ బుకింగ్ లతో ఉచితంగా వెండి నాణెం అందిస్తోంది. కస్టమర్లు కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చు. ఈ పండుగ ఆఫర్ల గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ విలువైన కస్టమర్లతో శాశ్వత సంబంధాలను ఏర్పరుచుకోవడానికి ఈ ప్రత్యేకమైన ఆఫర్లు ఒక మార్గం అని అన్నారు. కొత్త




ఆరంభాలకు శ్రీకారం చుట్టడానికి అక్షయ తృతీయ పర్వదినాన్ని ఒక శుభ సమయంగా అందరూ భావిస్తారని అన్నారు.

# నేడు మహిళల సమస్యలపై జాతీయ మహిళా కమీషన్‌ద్వారా విన తుల స్వీకరణ

## -జిల్లా అభివృద్ధి అధికారి అక్కేశ్వర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:రాష్ట్రీయ మహిళా ఆయోగ్ "ఆప్కేద్వార్-మహిళా జన్ సున్వాయి"పేరుతో ఈనెల 28వ తేది సోమవారం ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం6.00 గంటలవరకు బేగంపేట్ టూరిజం ప్లాజాలోని సమాగమం హాల్‌లోగల రెండవ అంతస్థులో జాతీయ మహిళా కమీషన్‌ద్వారా మహిళల సమస్యలను నేరుగా స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా అభివృద్ధి అధికారి అక్కేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. మహిళలు తమ ఫిర్యాదులను,వినతులను నేరుగా జాతీయ మహిళా కమీషన్‌కు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి అమానుషం

## తెలంగాణ మున్నూరు కాపు మార్క్స్ రాష్ట్ర డైరెక్టర్ ఇందూరి లత



మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : జమ్మూ కాశ్మీర్ దాడిలో అమాయక ప్రజలను చంపడం అమానవీయ చర్య అని ఈ సంఘటన తనను చాలా బాధ కలిగించిందని తెలంగాణ మున్నూరు కావు మార్క్స్ రాష్ట్ర డైరెక్టర్ మరియు మలక్పేట్ కాన్స్టెన్సీ సైదాబాద్ వార్డ్ మెంబర్ ఇందూరి లత గారు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వారిని క్షమించకూడదని భారతదేశ ప్రతిష్టను దిగజార్చడానికి కొంతమంది ఉగ్రవాదులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రతి ఒకరు ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికుల సేవకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని ఇందూరి లత గారు అనడం జరిగింది.

## పహల్గామలో హిందూ యాత్రికుల పై జరిగిన దాడిని నిరసిస్తూ ఇంజాపూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 27 ) : కాశ్మీర్ పహల్గామలో హిందూ యాత్రికులపై టెర్రరిస్టుల దాడిని నిరసిస్తూ శనివారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం ఆధ్వర్యంలో ఇంజాపూర్ హనుమాన్ మందిరం నుండి కమాన్ వరకు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన హిందువులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా కొండ్రు పురుషోత్తం మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామ లో హిందువుల పై జరిగిన ఉగ్రదాడికి ప్రతి చర్యగా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, యువ మోర్చా రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ నోముల కార్తీక్ గౌడ్, ఎస్ టి మోర్చా రాష్ట్ర కోశాధికారి దారవత్ శ్రీనివాస్ నాయక్, మాజీ కౌన్సిలర్ కదారి శ్రీలత అనిల్ కుమార్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్, జిల్లా యువమోర్చా నాయకులు మల్లెల ప్రేమ్ సాయి, బిజెపి నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి, కమదానం మోహన్ గౌడ్, నక్క రవీందర్ గౌడ్, మల్లెల ఉపేందర్, మల్లెల రామకృష్ణ, మల్లెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి

శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డం లక్ష్మయ్య (44), ఆదివారం రోజున బుల్కాపూర్ గ్రామ శివారులో గల గూడెపు ఒడక కుంటలో(చెరువు) లో చేపలు పట్టడానికి వెళ్లి, ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య జయమ్మ చుట్టుప్రక్కల ఎక్కడ వెతికిన కనబడకపోవడంతో, మధ్యాహ్నం 12 సమయంలో అక్కడ చెరువులోకి చూడగానే భర్త శవంగా పడి ఉండడం చూసిందని తెలిపారు. తన భర్తకు గతంలో కూడా మూర్ఛ,ఫిట్స్ వస్తుందని, గతంలో కూడా నాలుగైదు సార్లు ఫిట్స్ వచ్చి కింద పడిపోయేవాడని తెలిపింది. ఇప్పుడు కూడా చెరువులోకి వెళ్లగానే ఫిట్స్ వచ్చి ఉంటుందని, దీనివల్ల చనిపోయి ఉంటాడని పోలీసులకు సమాచారం ఇచ్చింది. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కరాటే శారీరక అభివృద్ధి, ఆత్మరక్షన పెంచుతుంది : కరాటే మాస్టర్ యాదగిరి

కందుకూరు, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 27): కరాటే శారీరక అభివృద్ధితో పాటు, ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని కరాటే మాస్టర్ యాదగిరి అన్నారు. మండలంలోని లేమూర్‌లో కె. యాదగిరి ఆధ్వర్యంలో కలర్‌బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. పలు గ్రామాల నుండి శిక్షార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏ.మేఘనాథ్‌రెడ్డి, కె.రాణప్రతాప్‌రెడ్డి, డిల్లి శ్రీధర్, ఎల్ల నారాయణ, సీహెచ్ అంజనేయులు, శ్రీధర్, సీహెచ్ బాల్‌రాజ్, మాస్టర్స్ శివ, నాగరాజు, మహిపాల్, శ్రీధర్, భాస్కర్, అనూష, మహాలక్ష్మీ, వైశాలి, ఆదిత్య, యుగేందర్, నవీన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు తరలిన చేవెళ్ల బీఆర్ఎస్ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) : చేవెళ్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరంగల్‌లోని ఎల్కతుర్తి జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఆదివారం ఉదయం నాయకులు తమ తమ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల మండలం నుంచి భారీ ఎత్తున్న వరంగల్ సభకు పెద్ద ఎత్తున్న తరలివెళ్లడం జరిగిందని, తెలంగాణలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.

# రాందేవ్ ఆసుపత్రి సేవలు అద్భుతం

- మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం
- వేలాది మంది మున్సిపల్ కార్మికులకు అన్ని రకాల వైద్య సేవలు
- ఒక్కో కార్మికునికి వేలాది రూపాయలు ఖర్చు ఉచితంగా వైద్య శిబిరం
- యాజమాన్యాన్ని యాజమాన్యం అభినందించిన ప్రముఖులు
- జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్







తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రోగులకు విశేష సేవ అందిస్తున్న రాందేవ్ ఆసుపత్రి సేవలు అద్భుతం అని జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ఆదివారం రాందేవ్ ఆసుపత్రిలో మున్సిపల్ కార్మికుల మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో స్కానింగ్ విభాగాన్ని శేరి సతీష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాందేవ్ ఆసుపత్రి రోగులకు సేవలు అందిస్తూనే సమాజానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులు, పోలీసులతో పాటు మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగాల నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. సమాజ హితానికి కృషి చేస్తున్న రాందేవ్ ఆసుపత్రి వైద్య సారథులు డాక్టర్ కమలాకర్ రావు, సీఈవో డాక్టర్ యోబు లతోపాటు వైద్య బృందాన్ని అభినందించారు. సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు ముందంజ లో ఉంటుంది. ఇందులో భాగంగా కి ఈ ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంపు నందు 2000 మంది జిహెచ్ఎంసి సానిటరీ వర్కర్స్, 400 మంది ఆశ వర్కర్స్ క్యాంపు లో జరిగిన ఉచిత పరీక్షలను వినియోగించుకున్నారు. ఈ క్యాంపు లో ఒక్కొక్క వ్యక్తి కి 35000 విలువగల పరీక్షలను చేయడం జరిగింది. ఉచిత టెస్టులు కన్సల్టేషన్స్ సి బి పి, ఆర్ బి ఎస్, హెచ్ బి ఏ 1సి, పి త్రీ టి ఫోర్ టి ఎస్ హెచ్, ఎల్ ఎఫ్ టి, లిపిడ్ ప్రొఫైల్, ఆర్ ఎఫ్ టి, ఆర్ఎఫ్టి, చెస్ట్ ఎక్రేస్, పాప్ సమీర్ ఫర్ ఫిమేల్, పిఎస్పీ ఫర్ ఫిమేల్, పి ఎస్ ఏ ఫర్ మేల్, మామ గ్రామ్, ఫిబ్రోస్కాన్, బిఎంఐ, బిఎంఐ, పిఎఫ్టి, ఈసీజీ 3డి, ఎకో, అల్ ఎక్రేస్, ట్రూ నాట్ నాట్ స్యూటర్ టెస్ట్, స్ఫుటం, హెచ్ఐవి టెస్ట్, గైనకాలజిస్ట్ కార్డియాలజిస్ట్ ఆర్థోపెడిస్ట్, ఆప్తమాలజిస్ట్, డెంటిస్ట్, ఫిజియోథెరపిస్ట్, డైటీషియన్, పల్మనాలజిస్ట్, డెర్మటాలజిస్ట్ విభాగ డాక్టర్లు జిహెచ్ఎంసి కార్మికులకు పరీక్ష నిర్వహించి రోగాలని నిర్ధారించారు. ఈ క్యాంపును జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్షి కమలాకర్ శాంపిల్ కలెక్షన్ రూమ్, డాక్టర్ కన్సల్టేషన్ విభాగాన్ని ప్రారంభించారు. బండి రమేష్ సిటీ అల్ట్రా సౌండ్, ఎమ్మారై ఎంఆర్ఐ విభాగాలను ప్రారంభించారు. ఈ క్యాంపు ను కూకట్పల్లి ప్రాంతంలోని అనేక మంది రాజకీయ నాయకులు రాందేవప్రు ఆసుపత్రి శ్రేయోభిలాషులు సందర్శించి ఆసుపత్రి చేసిన సేవలను, సమాజం పట్ల భాద్యతను గుర్తు చేసి కొనియాడారు. ఈ క్యాంపు ను ఐ సెంటర్ ను రవి కుమార్ యాదవ్ ప్రారంభించారు. డెంటల్ విభాగాన్ని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. కార్డియాలజీ విభాగాన్ని గొట్టిముక్కల వెంకటేష్ ప్రారంభించారు. బిజెపి నాయకులు ప్రీతం రెడ్డి మోమోగ్రామ్ విభాగాన్ని ప్రారంభించారు. లాబరేటరీ విభాగాన్ని సేరి సతీష్ రెడ్డి ప్రారంభించగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ బి ఎండి విభాగాన్ని ప్రారంభించారు. నిరోపతి విభాగాన్ని విద్యుత్ వర్మ ప్రారంభించగా ఫిబ్రోస్ స్కాన్ ను ఆదరణ ఫౌండేషన్ అధినేత అరిగెల రఘునాథ్ ప్రారంభించారు. ఈ క్యాంపు ను నిర్వహించడం చాలా ఆనందం గా ఉందని, సమాజం లో ని అన్ని వర్గాల వారికి చేరువలో కి తీసుకు రావాలని హాస్పిటల్ మానేజ్ మెంట్ విక్రమ్ దేవ్ రావు, మీరా







## పహల్గామ్ ఘటన బాధకరం

– వినయ్‌రెడ్డి, నరేందర్‌బాబులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): పహల్గామ్ ఘటన చాలా బాధకరమని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ అధ్యక్షులు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబులు అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడులను ఖండిస్తూ మతాలకు అతీతంగా శాంతి ర్యాలీని నిర్వహించారు. సన్ సిటీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ నుంచి బండ్లగూడ జాగీర్‌లోని ఫార్మాయిష్ హోటల్ వద్ద ఉన్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పహల్గామ్ దాడుల్లో గాయపడిన వారికి దేశమంతా అండగా ఉంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టబోయే ఏ చర్యకైనా తామంతా అండగా ఉంటామన్నారు. శాంతి, ఐక్యతకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అడ్వైజర్ సుధాకర్, ఉపాధ్యక్షులు నదీమ్, ప్రమీల, వంశీ, రాధాకృష్ణ, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరంగల్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ వట్టినాగులపల్లి 2 వ వార్డు అధ్యక్షులు బక్కని సాయి అన్నారు. ఆదివారం వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్, డి.వెంకటేష్, పి.రాజు, డి.మహేందర్, డి.రాజు, బీ.రాగుల్, డి.విక్రమ్, పున్నయ్య పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు మహేశ్వరం బిఆర్ఎస్ శ్రేణులు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 27): బిఆర్ఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తిలో నిర్వహించిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మాహేశ్వరం మండల పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మండలం నుండి అన్ని గ్రామాల్లోపెద్ద సంఖ్యలో గులాబీ శ్రేణులు తరలివెళ్ళారు. మండంలోని గ్రామాల్లో బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు.